# జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం




### -జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి

**నంద్యాల, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** గత పాలకుల నిర్లక్ష్యంతో జిల్లాలో అభివృద్ధి కుంటుపడిందని సమిష్టి కృషితో జిల్లాను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లెందుకు కృషిచేస్తామని రాష్ట్ర న్యాయ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్ల భవనాలు, పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌లతో కలిసి మంత్రులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు వాగ్దానం చేసిన మేరకు ప్రభుత్వం అన్నికార్యక్రమాలు చేసుకుంటూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల నంద్యాలపట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అదనపు ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్దం చేస్తామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి అదనపు పైపులైన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 13 లక్షల కోట్ల రూపాయల అప్పు ప్రస్తుత ప్రభుత్వం మీద పెట్టిందని ఆర్థికలోటు తీవ్రంగా ఉందని అప్పులు తీర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మాట ఇచ్చిన విధంగా ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అన్నివర్గాల పెన్షన్ దారులకు పెంచిన 1000 రూపాయలు మొత్తాన్నికలిపి జూలై 1న ఇంటివద్దనే పంపిణి చేస్తున్నట్లు వివరించారు. ఏప్రిల్, మే,.జూన్ మాసాలకు సంబంధించి పెరిగిన పెన్షన్ సొమ్ము నెలకు రూ.1000ల చొప్పున మూడు మాసాల అరియర్స్ కలుపుకొని మొత్తం రూ.7 వేలు ఇంటింటికి వెళ్లి పంపిణి చేస్తామని తెలిపారు. గతంలో నంద్యాల జిల్లా నెలకు 65.86 కోట్ల రూపాయలు పెన్షన్ మొత్తాన్ని పంపిణి చేసేవారని ప్రస్తుత జూలై మాసంలో అరియర్స్‌తో కలిపి రూ.150.23 కోట్లు పంపిణి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 2,21,240 మంది పెన్షన్లు ప్రతి నెల 93.14 కోట్ల రూపాయలు పంపిణి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదల సుఖ సంతోషాలను దృష్టిలో పెట్టుకొని పెన్షన్ మంజూరులపై మొదటి సంతకం చేశారన్నారు. అలాగే రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ల్యాండ్‌టైటిలింగ్ యాక్టు రద్దుచేశారన్నారు. మైనింగ్‌శాఖలో అక్రమంగా ఇసుక, ప్రకృతి సంపదలను అనుమతులకు మించి తవ్వుకోవడం తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీకి గండికొట్టి తీవ్రంగా నష్టపరిచారని వీటన్నింటిపై సమగ్ర నివేదికలు అధికారుల నుండి తెప్పించుకొని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ కమిటీలతో విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. పంచాయితీరాజ్ వ్యవస్థకూడ నిర్వీర్యం అయిందని గ్రామాల్లో వీధిలైట్లు, మురుగు కాల్వలు, అంతర్గతరోడ్లు లేవని రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి అభివృద్ధి చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. నాబార్డు ద్వారా వచ్చిన రూ.370 కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదని మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో రోడ్లు భవనాలశాఖకు సంబంధించిన గత ప్రభుత్వంలో గుత్తేదారులకు రూ.2700 కోట్ల బకాయిలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పార్టీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను న్యాయబద్ధంగా పోరాటం చేసి కాపాడుకుంటామని మంత్రి వివరించారు.

# ప్రభుత్వాసుపత్రిలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరిస్తా - మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అనా న్నరు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసరవిభాగంతో పాటు డయాగ్నోస్టిక్ బ్లాక్, చిన్న పిల్లల విభాగం, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. అక్కడ రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకునా న్నరు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలోని ప్రధానంగా విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈవిషయమై విద్యుత్‌శాఖ ఎస్ఈ, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడినట్లు చెప్పారు. విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని చెత్తబుట్టలు ఏర్పాటుచేసి అంటువ్యాదులు రాకుండా పిచికారి చేయాలని సూచించారు. ఇక చిన్నపిల్లల ఐసియు విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా ఏసీలుపనిచేయడం లేదన్నారు. అంతకు ముందు ఎక్స్‌రే విభాగంలో వారం రోజులుగా ఎక్స్‌రే మిషన్ పనిచేయడం లేదని మంత్రి టీజీ భరత్‌తో రోగులు సమస్యలు మొరపెట్టుకున్నారు. విద్యుత్ వైర్లను ఎలుకలు కొరికి వేయడం వల్ల పదే పదే విద్యుత్ సమస్యలు తలెత్తుతుందని సిబ్బంది మంత్రి దృష్టికి తెచ్చారు. ఎలుకల నివారణకు చర్యలుతీసుకోవాలని మంత్రి ఆదేశించారు. డయాగ్నోస్టిక్ బ్లాక్‌లో కాంట్రాస్ట్ సి.టి స్కాన్‌లు రోజుకు ఐదు మాత్రమే పనిచేస్తున్నాయని రోగులు చెప్పారు. గత కొన్ని రోజుల నుండి ఎన్ని సిటి స్కాన్‌లు పనిచేస్తున్నారని మంత్రి రికార్డులను పరిశీలించారు. ఎక్కువ కాంట్రాస్ట్ సి.టి స్కాన్‌చేసేందుకుచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రోగులు కూర్చోనేందుకు కుర్చీలు సైతం పాడవడంతో వెంటనే వీటిని మార్చాలని చెప్పారు. తాగునీరు దొరడంలేదని రోగులు వాపోయారు. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

### మహానందిలో మరో మారు చిరుత సంచారము

# బిక్కు బిక్కురమంటున్న భక్తులు



**నంద్యాల, జూన్ 29,ప్రభాతవార్తప్రతినిధి :** మహానందిలో చిరుతల సంచారము పరిపాటిగా మారడముతో అక్కడున్న సిబ్బంది, భక్తులు భయాందోళనలో బిక్కు బిక్కుమం టున్నారు. నల్లమల అడవీ ప్రాంతము నుండి రెండు మూడు రోజులకు ఒక సారి రాత్రి వేళ్లల్లో చిరుత సంచరిస్తుండముతో భక్తులు భయాందోలన చెందుతున్నారు. అసలు మహానంది దర్శనానికి వెళ్లాంటేనే భయపడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితము చిరుత అలయ ప్రాంగములోరని గోశాల వద్ద సంచరించంది. అయితే శుక్రవారము రాత్రి కూడా తిరిగి చిరుత అదేగోశాల వద్ద సంచరించిన సంఘటనలు సిసిపుటేజ్‌లో కనిపించడము భక్తులు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నారు. దీనికి తోడుభక్తులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయడముతో మరింత భయపడుతున్నారు.

# లారీ... కారు ఢీ..

### ఐదుమందికి గాయాలు

- ఇద్దరి పరిస్థితి విషమం
- కేసు నమోదు చేసిన పోలీసులు





**మంత్రాలయం, జూన్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట, మంత్రాలయం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుమందికి గాయాలయ్యాయి. మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ తెలిపిన వివరాల మేరకు మహారాష్ట్ర, లాతూర్ పట్టణానికి చెందిన లారీ(డిసిఎం) వాహనం గుల్బర్గా నుండి చింతామణికి వెళుతోంది. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రం, సిరా పట్టణం నుండి కారులో మొత్తం పదిమంది భక్తులు మంత్రాలయంకు వస్తూ ఉన్నారు. అయితే రాత్రి సమయంలో ఈ రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో కారులో ఉన్న రమ్య, శృతిలకు కాళ్ళు, చేతులు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. అదేవిధంగా లారీ డ్రైవర్ అవినాష్, హనుమంతురాజుకు బలమైన గాయాలయ్యాయి. అవినాష్‌ను మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### మద్దిలేటిస్వామి ఆలయానికి

# రూ.2.72లక్షల ఆదాయం

**బేతంచెర్ల, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సమేత క్షేత్రానికి శనివారం రూ.2,72,830ల ఆదాయం చేకూరినట్లు ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లకు వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం టికెట్లు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు, వసతి గదుల అద్దెలు, విరాళాలు, ఇతర సేవా టిక్కెట్ల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఆయన తెలిపారు.



# దళిత వాడలను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తా - ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి




**ఆత్మకూరు జూన్29, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో దళిత వాడాలను అన్ని విదాలుగా అభివృద్ధి చేసే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుంటుందని స్థానిక శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీజి, ఎబిఎం పాలెం కాలనీ వాసులతో చెన్నకేశవ స్వామి అరుగు వద్ద ముఖాముఖి కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు కర్నాకర్, సురేష్, సగినాల రత్నమ్మ, సరోజ, రమేష్‌లు కలసి మర్యాద పూర్వకంగా ఎంఎల్‌ఏను ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ దళితులకు అనేక సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక అభివృద్ధికి పాటుపడిన ఏకైక ప్రభుత్వం తెలుగుదశం అని అన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో దళితుల సంక్షేమం, అభివృద్ధితో పాటు భద్రత కరవైందని తెలియజేశారు. ఎన్నికల ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చి వచ్చే ఎన్నికలో మీ మనుషు గెలుచుకునే విదంగా దళిత వాడాలను సందర్శిస్తానని తెలిపారు. కరోనా కష్ట కాలంలో మున్సిపాలిటి విబాగంలో పనిచేసిన దళితులకు జీతాలు ఇవ్వకుండా మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి సొంతింటిలో పనిచేసే వారికి మున్సిపాలిటి నుంచి జీతాలు ఇప్పించుకున్న ఘనుడు అని తెలియజేశారు. శ్రీశైలం దేవస్థానం సొమ్మును మింగేసిన మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అక్రమాలను త్వరలోనే బయటికి తీసి ప్రజలకు శిల్పా నిజ స్వరూపాని చూపిస్తామని అన్నారు. దళితులను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విదంగా టిడిపి ప్రభుత్వం పాటుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాషా, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మోటర్ షఫివుల్లా, సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, గిరిరాజు, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, అరుణ్, మహిళ నాయకురాలు ఉమాదేవి, పొదుపు సంఘం మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ చేతుల మీదుగా కంటి శుక్లం శస్త్ర చికిత్స శిభిరం ప్రారంభం... శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహం వద్ద ఏర్పాటు చేసిన శంఖరా నేత్రాలయ కంటి వైద్యశాల (చెన్నై) డాక్టర్ జివిఎస్ సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరైయారు. వైద్య నిపుణులు ఎంఎల్ఏను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స శిభిరంను ప్రారంభించి అక్కడ వచ్చిన శిభిరంను సందర్శించి వైద్యాధికారులను వలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# టీ బంకులపై వరుస ఛోరీలు

### - బెంబేల్లుతున్న చిరు వ్యాపారులు
### - సిసీ కెమారులున్నా.. పట్టుకోని పోలీసులు

**కోడుమూరు, జూన్ 29, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణ శివారుల్లో ఉన్న టీ బంకులల్లో ఛోరీ చేసేందుకు దొంగలు టార్గెట్ చేసుకుంటున్నారు. ఇలా టార్గెట్ చేసిన ఒకే టీ బంకులో ఇప్పటి వరకు ఆరు సార్లు వరుసగా ఛోరీలు చేస్తున్నా ఇంత వరకు ఏ ఒక్క ఛోరీపై దొంగలను గుర్తించి వారిపై పోలీసులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు .., అంతే గాక ఏ ఒక్క దానికి రికవరీలు లేక పోవడం గమనార్హం. తరుచూ దొంగ తనంకు గురౌతున్న బంకులో ఇదే బంకులో సిసి కెమారాలను అమర్చినా కూడా దొంగలు బంకును టార్గెట్ చేసుకొని ఛోరీలు చేస్తునే ఉన్నారు. ఇలా టీ బంకులను టార్గెట్ చేసిన దొంగల వల్ల ఇక్కడి చిరువ్యాపారులంతా బెంబేళ్లుత్తుతున్నారు. ఇదే బంకుపై మళ్లీ గత రాత్రి 12.13 గంటల సమయంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముందు రాము అనే వ్యక్తికి సంబంధించిన బంకులో గుర్తు తెలియని దొంగలు బంకులో చొరబడి బంకులో ఉన్న ఆరు వేల రూపాయలు విలువ చేసే సిగరెట్లు బండళ్లను దొంగలించుకు పోయ్యారు. ఈ సంఘటనను బంకులో ఉన్న సిసి కెమారాలో ఇద్దరు వ్యక్తులు ముఖాలకు మాస్కులు, చేతులకు గౌజులు వేసుకొని బంకులో చొరపడిన దృశ్యాలు కెమోరాలో నమోదు అయ్యాయి. ఈ విషయం శనివారం ఉదయం టీ బంకును ఉదయం తెరవగానే నిర్వాహుకుడు రాము ఖంగు తిన్నాడు. మళ్లీ బంకు ఛోరీకి గురైందని బోరున విలవిల్లాడు. వెంటనే ఈ విషయాన్ని కోడుమూరు పోలీసుల సమాచారం అందించారు. బాదితుడు ఫిర్యాదు మేరకు పోలీసులకు ఛోరీకి గురి కాబడిన టీ బంకు దగ్గరకు వచ్చి బంకును పరిశీలించారు. బంకులో సిసి కెమారాలో దొంగలు చొరబడిన దృశ్యాలను పోలీసులకు బాదితుడు రాము చూపించాడు. బాదిత రాము ఇది వరకు వరకు డ్రైవర్ వృత్తిని చేసుకుంటూ జీవనం సాగించే వాడు. ఈ వృత్తిని మానుకొని భార్య, భర్తలు కలిసి టీ బంకును నిర్వహించుకుంటూ జీవనం సా గించే వారికి తరుచు దొంగల బెడద వల్ల వారు సంపాందిస్తున్న సొమ్ము అంతా దొంగల పాలు చేసుకోవడంతో ఆ కుటుంబం అంతా కన్నీటీపర్యంతమయ్యారు. గత ఆరు సార్లు జరిగిన దొంగ తనాల వల్ల బాదిత రాముకు 91 రూపాయల దాకా నష్ట పోయాడు. వీటికి సంబంధించిన దొంగ తనాల వల్ల నష్ట పోయిన వాటి గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయినా తన బంకులో జరుగుతున్న వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న దుండగులను పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన సొమ్మును రికవరి చేయలేదని బాదితుడు వాపోతున్నాడు. ఈ బంకుల మాదిరిగానే




పట్టణంలో మరి కొన్ని బంకుల్లో కూడా ఛోరీలు జరుగుతున్నా వాటి సమాచారాలను బాదితులు పోలీసుల దృష్టికి తీసుకురావడం లేదు.

**విచారిస్తాం.. దొంగలను పట్టుకుంటాం : ఎస్సై** ఉదయం కోడుమూరు పట్టణ శివారులో ఉన్న టీ బంకు ఛోరీకి గురికాబడిన విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని కోడుమూరు ఎస్సై బాలనరిసంహులు తెలిపారు.




# మిట్ట కందాలలో నలుగురికి అతిసారా

### - గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి
### - వైద్యశిబిరం ఏర్పాటు





**పాములపాడు జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని మిట్టకందాల గ్రామంలో నలుగురు అతిసారా బారీనపడ్డారు. గ్రామంలో అతిసారా కేసులు నమోదు కావడంతో అధికార యంత్రాంగం అ ప్రమత్తమయ్యారు. గ్రామంలో తాగు నీటి టా ్యంకులను, బావులను శుభ్రంచేసి క్లోరినేషన్ చేశారు. పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ మిట్టకందాల గ్రామాన్ని సందర్శించి పాములపాడు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో అతిసారాతో బాధపడుతున్న నలుగురిని పరామర్శించారు. కృష్ణారావుపేట రహదారిలో పైపులైన్ లీకేజిని పరిశీలించారు. ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్, ఇఓఆర్డీ శ్రీనివాసులు నాయుడు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతారావు, పాములపాడు వైద్యాధికారి నాగలక్ష్మీదేవి, గ్రామంలోని అన్నినీటి వనరులను పరిశీలించి పైపులైన్ లీకేజికి మరమ్మత్తులు చేయించారు. గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.



## స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు

**కొత్తపల్లి, జూన్29, ప్రభాతవార్త :** మండలంలోని దుద్యాల గ్రామ పంచాయతీకి స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు అయిందని దుద్యాల గ్రామ సర్పంచి చందమాల శోభలత తెలిపారు. ఆమె శనివారం దుద్యాల గ్రామంలో నూతన ట్రాక్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో దుద్యాల గ్రామం మెజర్ పంచాయతీ కావడంతో కేంద్ర ప్రభుత్వం దుద్యాల గ్రామ పంచాయతీకి స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా కర్నూల్ భారత్ ఆగ్రోఎజెన్సీ ట్రాక్టర్ మంజూరు చూసిందన్నారు. ట్రాక్టర్ ద్వారా గ్రామంలో ఉన్న చెత్త చెదారం పారిశుద్య పనులకు ఉపయోగించడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. దుద్యాల గ్రామ పంచాయతీకి స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్ మంజూరు కావడంపై ఆమె హర్షం వ్యక్తంచేశారు. అనంతరం ట్రాక్టర్ ద్వారా గ్రామంలో ఉన్న చెత్త చెదారం పారిశుద్ద కార్మికులు తొలగించారు. ఈ కార్యక్రమంలో రమేస్ బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**కొత్తపల్లి, జూన్29, ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని పాలెంచెరువు చెంచుగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో గ్రేడు 2 ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తు పదవీ విరమణ చేసిన కనక చంద్రశేఖర్ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిదిజగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని గౌరవంగా పదవీ విరమణ పొందడం గొప్ప అదృష్టం అన్నారు. ఎంతోమంది గిరిజన విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకవచ్చేందుకు అహర్నిశలు కృషి చేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయం అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో సమాజ సేవలో భాగసామ్యంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంక్షేమ అధ్యక్షులు జవహర్ నాయక్ ఉపాధ్యాయిలు సుబ్రమణ్యం, స్వప్నప్రియ, రవినాయక్‌రాణెమ్మ, దరగమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థుల హాస్టల్ కర్నూలులో ఏర్పాటు చేసేందుకు కృషి - మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, జూన్ 29, ప్రభాతవార్త:** నగరానికి దూరంగా ఉన్న మైనార్టీ విద్యార్థుల వసతి గృహాన్ని కర్నూలు నగరంలో ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రభుత్వ అతిథి గృహంలో ఆయన సమగ్ర శిక్షా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో ఉన్న పాఠశాల నిర్వహణ విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకునా న్రు. 2014-2019 మధ్య విద్యార్థుల హాజరు పాఠశాలల నిర్వహణతో పాటు గడిచిన ఐదు సంవత్సరాల్లో ఎలాంటి విధానాలు పాటించాలో తెలపాలన్నారు. ఇకపై పదిసంవత్సరాలకు పైబడిన పాఠశాలల భవనాల సామర్థ్యాన్ని వెంటనే పరిశీలించి రిపోర్టు తయారు చేయాలన్నారు. అవసరమైన వాటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని అదేశాలు జారీచేశారు. ఇక కేంద్రప్రభుత్వ భాగస్వామ్యంతో మంజూరైన పాఠశాలలను నిర్మించేందుకు ముందుకు వెళ్తామన్నారు. తమ ప్రభుత్వంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వసతి గృహాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదులపై మంత్రి స్పందించారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని వేలే వ్ర్ అధికారులను అదేశించారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్, ఈఈ రఘురామిరెడ్డి, డిఈ కర్రెన్న, ఏఓ రజనీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పార్టీ అధ్యక్షుని కలిసిన రాష్ట్ర కార్యదర్శి

**కోవెలకుంట్ల, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నూతనంగ ఎంపికైన పల్లశ్రీనివాస యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శ గడ్డంరామకృష్ణారెడ్డి శనివారము ఉదయం విజయవాడలో కలిశారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలో ఎన్నికల్లో ప్రభజనము సృష్టించిన పిదప పార్టీ అధ్యక్షు పగ్గాలు గాజువక ఎమ్మెల్ఏ శ్రీనివాసయాదవ్‌కు జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అప్పగించారు. దీనితో రాష్ట్రం కార్యవర్గంలో ఉన్న తాను అధ్యక్షుని కలిపి కృతజ్ఞనలు చెప్పామని గడ్డం రామకృష్ణారెడ్డి చెప్పారు.

## పదవీ విరమణ చేసిన విర్వోలకు సన్మానం

**కోడుమూరు, జూన్ 29, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో శనివారం పదవీ విరమణ చేసిన ఇద్దరు విర్వోలు సంజీవరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డిలకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో పని చేసిన సన్మాన కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల విఆర్వోలు, గ్రామ సచివాలయ అధికారులు వచ్చి పదవీచ్యుతులైన అధికారులకు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు గత మూపై ఏళ్ల పాటు గ్రామాలల్లో విఆర్వోలుగా ఉండి వారు ప్రజలకు చేసిన పాలనపై పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, కోడుమూరు తాహశీల్దార్ గురుప్ప, డిప్యూటీ తాహశీల్దార్ రామా ంజినేయులు, మండల సర్వే అధికారి సునీల్, విఆర్వోలు ఎల్లప్ప, నారాయణ, పరమేష్, మధు, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, అక్బర్, జయరాముడు, అమడగుంట్ల మధు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు విజయభాస్కర్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెకు ్ట, జూన్29, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షే త్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన వితరణ పథకంనకు నంద్యాల వాస్తవ్యులు ఏరాసు సుబ్బారెడ్డి దంపతులు రూ.1,00,000/-ల విరాళంను అన్నదాన ప్రసాద వితరణ పర్యవేక్షకులు మదుసుధన్‌రెడ్డికి దాతలు శనివారంనాడు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## పిచ్చికుక్క కాటుకు గాయపడిన బాలుడు

**హొళగుంద, జూన్ 29, ప్రభాతవార్త :** హొళగుందలోని స్థానిక ఈబిసి కాలనీలో ఇంటి వద్ద ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలుడిపై పిచ్చికుక్క దాడి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు హొళగుందలోని ఈబిసి కాలనీకి చెందిన సైఫుల్లా కుమారుడు పర్వాన్ అనే నాలుగేళ్ల బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో పిచ్చికుక్క బాలుడి తలను పట్టుకుని రక్తపుగాయాలు చేసిందన్నారు. గమనించిన స్థానికులు సైఫుల్లా, ముజుమ్మీల్, అబీబుల్లా, నూరుల్లా, హఫీజులు పిచ్చికుక్క బారి నుండి బాలుడిని విడిపించి పిచ్చికుక్కను కట్టెలతో చంపేయడం జరిగిందన్నారు. పిచ్చికుక్కను ఇలాగే వదిలేస్తే ఇతర పిల్లలను కూడా కరిచే ప్రమాదముందని కుక్కను చంపడం జరిగిందని స్థానికులు తెలిపారు. గాయపడిన బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి తరలించారు. చిన్నపిల్లలు స్కూల్, ట్యూషన్ కోసం బయటకు వెళుతుంటారని కుక్కల బారిన పడకుండ చూడాల్సిన భాద్యత పంచాయతీ అధికారులపై ఉందన్నారు. కావున గ్రామ పరిధిలో ఉన్న కుక్కలను పంచాయతీ అధికారులు పట్టుకుని కొండ ప్రాంతాల్లో దూరంగా వదిలేయాలని గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మాతృమరణాలపై దృష్టి పెట్టండి

**న oద్యాల, హస్పటల్, జూన్ 29, ప్రభాతవార :** జిల్లా మాతృమరణాలపై దృష్టి పెట్టాలని డియంహెచ్ఓ వెంకటరమణ చెప్పారు. శనివారము నందికొట్కూరు పట్టణంలోని ప్రాదమిక అరోగ్య కేంద్రముల మరియు ఎర్రమఠం టంగుటూరు ప్రాదమిక అరోగ్య కేంద్రాల్లో పరిదిలో మాతృ మరణముల పైన సంబందిత వైద్యాదికారులుసూపరువై. ర్లు ఏయన్‌యంలఅవావర్కుర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా డియంహెచ్ఓల మాట్లాడుతూ మాతృ మరణాలను తగ్గించాలని కోరారు.

## బండలాగుడు పోటీలు

**తుగ్గలి, జూన్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో కాశిరెడ్డి నాయన 19వ వార్షికో త్సవం సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో న్యూ కేటగిరి విభాగంలో బండలాగుడు పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.40వేలు దాతలు లక్ష్మీదేవి సంఘపట్నం అవుకు మండలం, 2వ బహుమతి రూ.30వేలు దాతలు చాకలి రంగయ్య కుమారులు రాంపల్లి, దేవర్ ఇంటి మునప్ప కుమారులు నల్లగుండ్ల గంగన్న గారి కుమారుడు, 3వ బహుమతి రూ.20వేలు దాతలు ఉచ్చప్ప గారి రంగన్న కుమారుడు నెట్టికంటి పగటిరాయి, 4వ బహుమతి రూ.15వేలు దాతలు రాజు లక్ష్మన్న, రాంపల్లి గ్రామం సుంకన్న చిన్నగుండ్ల, 5వ బహుమతి రూ.10వేలు దాతలు మొట్టే హనుమంతులు గెలుపొందిన విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## టి.డి.పి.నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే

**వెలుగోడు, జూన్ 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బన్నూరు రాఘవరెడ్డి ఇటీవలే ఆనారోగ్యానికి గురి అయ్యారు. ఈ విషయం తెలియడంతో శనివారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మల్లా శంకర్‌రెడ్డి, ప్రసాద్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు



**గడివేముల, జూన్29, ప్రభాతవార్త;** మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పట రామచంద్రారెడ్డి, యువ నాయకుడు పంట వంశీధర్‌రెడ్డి, పంట దిలీప్‌కుమార్‌రెడ్డిలు శనివారంనాడు నంద్యాల జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో మంత్రులను కలిశారు. ఈ మేరకు మంత్రి, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే మరియు మంత్రి ఎం.డి.ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే చరిత, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు, నందికొట్కూరు ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే వామ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**- ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాల్**

**ఆదోనిలీగల్, జూన్29, ప్రభాతవార్త;** వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రి, ఆరోగ్యశ్రీ సౌజన్యంతో ఆదివారం పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్‌లోని హరళయ్యస్వామి ఆలయం వద్ద ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఎన్ఆర్ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఎన్ఆర్ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ అవసరమైనవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. కంటికి సంబంధించిన పరీక్షలు చేసి డాక్టర్ల సిఫారసు మేరకు ఆరోగ్యశ్రీ సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు ఆదోనిలో నిర్వహించిన అనంతరం ఆపరేషన్లకు అవసరమైన వారికి డాక్టర్ల సలహాల మేరకు నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో గతంలో కూడా వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. అలాగే సంతానం లేని వారికి ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

## పేద కార్మికుల పై కక్షసాధింపు ధోరణి వీడాలి

**- రాజకీయాలతో కార్మికులను ముడిపెట్టవద్దు - ఏఐటీయుసీ**

**బనగానపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న పేద కార్మికులు, స్కావెంచర్స్, హాస్టల్ వర్కర్స్, కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రాజకీయాలతో ముడిపెట్టి అర్ధంతరంగా తొలగించాలనే ఆలోచన మానుకోవాలని ఏపీ ప్రభుత్వ పాఠశాలల ఆయా అండ్ స్వీపర్స్ యూనియన్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శివబాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికులను రాజకీయాలతో ముడిపెట్టకుండా కార్మికులుగానే చూడాలని ఏ ప్రభుత్వం వచ్చినా కార్మికుల హక్కుల కోసం పోరాటమే అజెండా అని డి.శివబాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ బనగానపల్లె అధ్యక్షులు రవి, కార్మికురాల్లు పుల్లమ్మ, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు వినియోగించిన వివిప్యాడ్‌లకు పేపర్‌రోల్, అడ్రస్ ట్యాగ్‌లను తొలగింపు



**నంద్యాల, జూన్ 29, ప్రభాత వార్తప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలకు వినియోగించిన వివి ప్యాడ్‌లకు పేపర్‌రోల్, అడ్రస్‌ట్యాగ్‌లను విడగొట్టె ప్రారంభించామని జిల్లాకలెక్టరు డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం టెక్కె మార్కెట్‌లోని ఈవిఎంలు భద్రపరిచిన గోడౌన్లను జాయింట్ కలెక్టరు టి రాహుల్ కుమార్‌రెడ్డితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేశారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు, అసె oబ్లీ నియోజకవర్గాల ఎన్నికలకు వినియోగించిన వివి ప్యాడ్‌లకు, అడ్రస్ ట్యాగ్‌లు, పేపర్‌రోల్‌ను తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. డిఆర్వో ఏ పద్మజ, డ్వామా పిడి, వివిప్యాట్‌ల నోడల్ అధికారి రామచంద్రారెడ్డి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ఆళ్లగడ్డ, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి అయితే ఉద్యోగ సమయంలో ఉద్యోగ బాధ్యతలు నిజాయితీతో సమర్ధవంతంగా నిర్వహించినప్పుడు మంచిగుర్తింపు లబించి రాబోవు ఉద్యోగులకు అదర్శంగా నిలుస్తామని డివిజనల్‌ఏరియా కోర్డినేటర్ దానం అన్నారు. శనివారం ఆళ్లగడ్డ డిఆర్‌డిఏ వెలుగుకార్యాలయంలో అసిస్టెంటు ప్రాజెక్టు మేనేజరుగా పనిచేస్తున్న దోని ప్రసాద్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఏరియా కో-ఆర్డినేటర్ దానం అధ్యక్షతన అడిషనల్ ఏపిఎం శేషమ్మఅద్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఎం ప్రసాద్ మాట్లాడుతూ యూఎన్‌డిపి అధ్వర్యంలోపేదలకు సేవ చేయడం శుభదాయకం అన్నారు. ఉద్యోగ విధుల్లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవడం జరిగిందని అన్నింటిని ఓర్చుకొని విధులు సమర్ధవంతంగా నిర్వహించి ఉన్నత ఉద్యోగుల మన్ననలు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ విధుల్లో చేరినప్పుడు పదవి వీరమణ తప్పనిసరి అని అయితే వారి పనులను బట్టి గుర్తింపురావడం సర్వసాధారణం అన్నారు. దోని ప్రసాద్ ఏపిఎంగా మంచిపేరు సంపాదించుకన్నారని అభినందించారు. అనంతరం పదవీ విరమణ పొందిన దోని ప్రసాద్, ఆయన సతీమణి వీరోణిక సత్యవేదలను పూలమాలలు వేసి దుశ్శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్త్రీనిధి ఏజీఎం నాగప్రసాద్, జిల్లా ఉన్నతి కో-ఆర్డినేటర్ శివ, సిసిలు వెంకటయ్య, గోపాల్, తిరుపతయ్య, ఏపిఎంలు శ్రీను, రవి, గ్రామైక్య సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు..!

**తుగ్గలి, జూన్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో పెండేకల్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప పదవీ విరమణ కావడంతో ఆయనకు వైసిపి నాయకులు అట్లా బసిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాంకొండ సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డి, పెండేకల్లు సర్పంచ్ లీలావతి, ఎంపిటిసి రంగన్న, మద్దిలేటితో పాటు మారెళ్ల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, గుంత రఘు, టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, తెలుగు యువత నాయకుడు మోహన్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్‌లు అంకాలప్ప దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీగా అంకాలప్ప పెండేకల్, మారెళ్ల, రాంకొండ, రాంపల్లి పంచాయతీలలో సేవలందించడం జరిగిందన్నారు. ప్రజాసేవ చేయడము, ప్రజలకు దగ్గరగా ఉండేది ఒక ప్రభుత్వ ఉద్యోగి మాత్రమేనని అన్నారు. ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందడం కొంచెం భాదగానే ఉన్నప్పటికీ జీవితంలో ఉద్యోగం అన్న తర్వాత పదవీ విరమణ పొందడం కూడా ఉంటుందని అన్నారు. డ్యుటీ విషయంలో బంధాలు, అనుబంధాలకు దూరమై ఎన్నో భాదలు, భాధ్యతలు ఉన్నప్పటికీ మరిచిపోయి 30ఏళ్ల ప్రతిక్షణం ఒక చాలెంజ్‌గా తీసుకుని ప్రజలకు సేవ చేశారన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగచంద్ర, చాణిక్య, జొన్నగిరి కావలి అంజి, తుగ్గలి మాజీ సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**ఆదోని టౌన్, జూన్ 29, ప్రభాతవార్త :** జిల్లా ఉపాధి హామీ పథకంలో జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ యూనియన్ నూతన కమిటీని శనివారం కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కర్నూలు జిల్లా అధ్యక్షులుగా తిరుమలేష్, ఉపాధ్యక్షులుగా మధుశేఖర్, సెక్రటరీగా రాముడు, జాయింట్ సెక్రటరీగా బి సుధాకర్, బివిజి వెంకటేష్, ట్రెజరరీగా బషీర్ అహ్మద్, లీగల్ అడ్వైజర్‌గా అయ్యస్వామి, చిన్న ఉసేన్‌లు ఎన్నిక కావడం జరిగింది. అనంతరం జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలేష్, కమిటీ సభ్యులు పిడిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు నాగేశ్వర్‌రెడ్డి, గిడ్డయ్య, గౌస్ మోహిద్దీన్, జిల్లాలోని టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సహజం

**:- ఎంపిడిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ షర్మిల**



**తుగ్గలి, జూన్ 29, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలు పదవీ విరమణ రోజున గుర్తుకు వస్తాయని పెండేకల్లు పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప సేవలను కోల్పోవడం ఒక్కింత భాదగా ఉన్నా ఇది ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని ఎంపిడిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ షర్మిలలు అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పెండేకల్ పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ అంకాలప్ప సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. వివిధ ప్రాంతాలలో 30ఏళ్లు పనిచేసి తోటి ఉద్యోగులకు ఎంతో ఆదర్శంగా నిలిచారని అతని శేష జీవితం నిండు నూరేళ్ల ఆయుషు ఆరోగ్యాలతో ఉండాలన్నారు. పంచయతీ సెక్రటరీ అంకాలప్ప మాట్లాడుతూ తన 30ఏళ్ల సర్వీసులో ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్నానని అన్నారు. అయినప్పటికీ వాటన్నింటిని ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. అనంతరం అంకాలప్ప దపంతులకు ఎంపిడిఓ, సిబ్బందితో పాటు పలువురు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓఆర్‌డి గోపాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెట్టి, జూనియర్ అసిస్టెంట్ రామ్ బ్రహ్మం, పంచాయతీ సెక్రటరీలు రామాంజనేయులు, కార్తీక్, రామకృష్ణ, శివ, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డితో పాటు విఆర్ఓలు ఆయా గ్రామాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్29, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు శ్రీ అన్యరెడ్డి మరియు వారి బృదం, హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాక్రమంలో గణేష పంచతంత్రం, నమశ్శివాయతే, శవతాండవం, జతిస్వరం తదితర గీతాలకు అష్టకాలకు పి.సంపత్‌కుమార్, అశ్రిత, హామికాశ్రీ, ప్రియాంక రాయల్, దీక్షిత, తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## ఉద్యోగ బాధ్యతల నుండి శాశ్వత విరమణనే పదవీ విరమణ



**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త:** ఉద్యోగ బాధ్యతల నుండి శాశ్వత విరమణ తీసుకోవడమే పదవీ విరమణ అని డివిజనల్ ఏరియా కో ఆర్డినేటర్ ధోని దానం పేర్కొన్నారు. శనివారం ఆళ్లగడ్డ డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తున్న ధోని ప్రసాద్ సర్వీసు పూర్తి చేసుకోవడంతో పదవీ విరమణ కార్యక్రమం నంద్యాల జిల్లా ఏరియా కో ఆర్డినేటర్ దానం అధ్యక్షతన అడిషనల్ ఏపీఎం శేషమ్మ ఆధ్వర్యంలో ధోని ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏపీఎంగా పనిచేస్తున్న ప్రసాద్ మాట్లాడుతూ తాను యుఎన్‌డీపీగా ఉద్యోగ బాధ్యతలు మొదటగా తీసుకున్న రోజున ఈ పదవీ చాలా కష్టతరంగా ఉంటుందని భావించానన్నారు. యుఎన్‌డీపీ ఆధ్వర్యంలో పేదలకు సేవలు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ ఉద్యోగ బాధ్యతల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు మాత్రం ఏ ఉద్యోగి అయినా ఉద్యోగంలో చేరిన తరువాత పదవీ విరమణ తప్పనిసరని వారు చేసే పనితనంతో గుర్తింపు రావడం జరుగుతుందన్నారు. ధోని ప్రసాద్ ఏపీఎంగా మంచి పేరు సంపాదించుకోవడం జరిగిందని పలువురు అభినందించారు. పదవీ విరమణ పొందిన ధోని ప్రసాద్ ఆయన సతీమణి విరోనిక సత్యవేదలను పూలమాలలువేసి శాలువలతో పలువురు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ నిధి ఏజీఎం నాగప్రసాద్, జిల్లా ఉన్నతి కో ఆర్డినేటర్ శివ, సీసీలు వెంకటయ్య, గోపాల్, తిరుపతయ్య, ఏపీఎంలు శ్రీను, రవి, గ్రామైక్య సంఘాలు, సీసీలు, బుక్‌కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి స్కూల్ కిట్లు అందేలా చర్యలు

**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠవాలల్లో చదివే ప్రతిఒక్క విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ కిట్లు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి లలితమ్మ కోరారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే స్కూల్ కిట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు ప్రస్తుతం విద్యార్థులకు అందించే షూ మాత్రం వచ్చాయని పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు త్వరలోనే ఆయా పాఠశాలలకు అందుతాయన్నారు. జిల్లాలో 13,37,152 పాఠ్యపుస్తకాలు, 9,51,500 నోటు పుస్తకాలు, 1,52,013 బ్యాగ్‌లు, 1,39,061 బెల్ట్‌లు, 28,934 నిఘంటువులు, 1,52,013 జతల యూనిఫామ్‌లు మంజూరయ్యాయన్నారు. ఇంకా ఎక్కడైనా ఏమైనా తక్కువ ఉంటే ఆయా పాఠశాలలకు అందజేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం మండలంలోని కేపీ తండాలో విద్యార్థులకు స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఆమె వెంట అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి యూనుస్ బాషా, ఎంఈవోలు అనురాధ, న్యాంతుల్లా, హెచ్ఎం కోటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి కృషి

**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా తెలిపారు. శనివారం స్థానిక మెయిన్ బజారులోని టీడీపీ కార్యాలయంలో మండల సీఐటీయు అంగన్‌వాడీ సంఘం నాయకులు పద్మావతి, నాగమణిల ఆధ్వర్యంలో ఎం.ఎస్.అన్సర్ బాషాను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం మండల సీఐటీయు నాయకులు ఆయనకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు వసంత, కళ్యాణి, అనురాధ, రజిని, నాగలక్ష్మి, కళావతి, రెహానా, రాజమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలి

**నందికొట్కూరు, జూన్ 29, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని పి.డి.యస్.యు.నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యాక్షుడు పి.మర్రిస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పి.డి.యస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బాస్కర్ మాట్లాడుతు దేశ వ్యాప్తంగా వైద్య విద్యా కోర్సులు చదవాలనుకొని 24 లక్షల మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసారు. నేషనల్ అసిస్టెంట్ ఏజెన్సీ నీట్ యూజీ-2024 పరీక్ష నిర్వహణ సక్రమంగా జరపకపోడం వలన ఇద్యార్థులు తీవ్ర ఆంధోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మార్కులు అవకతవకలు విడుదల చేసిన ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడం వారిలో 8మంది ఒకే కేంద్రం కావడం గమనార్హమన్నారు. కావున తక్షణమే నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిషత్తును దృష్టిలో పెట్టుకొని విచారణ జరిపి మరోసారి నీట్ పరీక్ష నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిప్సం, అరుణ్, ముజామిల్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత సర్వీసింగ్‌తో కస్టమర్లకు సేవలు అందిస్తాం..!



**కర్నూలు రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** అత్యున్నత సర్వీసింగ్‌తో కస్టమర్లకు సేవలు అందిస్తామని, అభివృద్ధి కోసం ప్రతిఒక్కరు ముందడుగు వేయాలని యమహా షోరూం యజమాని సోమశేఖర్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డిలు అన్నారు. కర్నూలు నగరం నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలో యజమాని సోమశేఖర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య కుమార్‌రెడ్డి, విశ్వ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా యమహా షోరూంను ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, బిసి ఇందిరారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి నాయకులు గౌరు వెంకటరెడ్డి, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సోమశేఖరెడ్డి, కెవి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరు ముందడుగు వేయాలన్నారు. ఈ షోరూం ద్వారా దాదాపు 70మందికి ఉద్యోగ కల్పన కలుగుతుందన్నారు. నందికొట్కూరు, నంద్యాల రోడ్డు ప్రాంతంలోని ప్రజలకు షోరూం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. గతంలో కంటే సర్వీసింగ్ అత్యున్నతంగా కల్పిస్తామన్నారు. కస్టమర్లకు సైతం ప్రత్యేక గౌరవాన్ని అందిస్తూ ముందుకు కొనసాగుతామని పేర్కొన్నారు. చైతన్య కుమార్‌రెడ్డి మాట్లాడుతూ షోరూం నందు ప్రతిరోజు సర్వీస్, స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉంచుతామన్నారు. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఎఫ్ జెడ్, ఎఫ్ జెడ్ ఎక్స్, ఎఫ్ 1-5వంటి వాహనాలతో పాటు ఇతర వాహనాలు కూడా ఉన్నాయని చెప్పారు. కావున కర్నూలు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యమహా షోరూం స్పేర్ పార్ట్స్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పార్ధసారథిని కలిసి తెదేపా సీనియర్ నాయకులు ఉలిగయ్య



**ఆదోని, జూన్ 29, ప్రభాతవార్త :** ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారధిని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెనుకబడిన మంత్రాలయం నియోజకవర్గ సమస్యలు ఎమ్మెల్యే పార్ధసారథికి వివరించారు. మంత్రాలయం అభివృద్ధికి మీవంతుగా సహాయ, సహకారాలు అందచేయాలన్నారు. విద్య, ఆరోగ్య మరియు రైతన్నలకు సరైన సమయానికి కెనాల్ నీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉలిగయ్య తనయులు సతీష్ నాయుడు, లాక్కే గోవిందు, హాల్వి సిద్దప్ప, మహాదేవ, యంకన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాతో అప్రమత్తంగా ఉండండి

**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, అతిసార, మెదడువాపులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ఇమ్రాన్ తెలిపారు. శనివారం మండలంలోని రాంపల్లె గ్రామంలో సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి మలేరియా నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రివేళల్లో దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. కలుషిత నీరు తాగితే అతిసారకు గురవుతారని అందువల్ల ప్రతిఒక్కరు నీరు వేడిచేసుకుని చల్లార్చుకోని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, సీహెచ్‌వో శ్రీకాంత్, ఎంపిహెచ్ఏ శేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సస్పెండ్

**కొత్తపల్లి,జూన్29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తపల్లి పోలిస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ సస్పెండ్ చేసినట్లు కొత్తపల్లి యస్ఐ హరిప్రసాద్ తెలిపారు. కొత్తపల్లి పోలిస్ స్టేషన్‌లో విధులు నిర వ్రహిస్తున్న కానిస్టేబుల్ విష్ణువర్ధన్ రెడ్డి పీసీ నంబర్ 1081 అనే కానిస్టేబుల్ కొత్తపల్లి,పాములపాడు మండాలాల్లో విధులు నిర్వహిస్తున్న సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని,ఎన్నికల సమయంలో విధులు సరిగ్గా నిర వ్రహించలేదని,మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రజలను మద్యం సేవించి ఇబ్బందులకు గురి చేసేవారని పలు ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి అందడంతో జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి విచారణలో కానిస్టేబుల్ ప్రవర్తన సరిగ్గా లేదని దాంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## ఎపియుడబ్ల్యుజే యూనియన్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ బుడ్డాకు ఘన సన్మానం



ఆత్మకూరు జూన్29,ప్రభాతవార్త: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని ఎపియు డబ్ల్యుజే యూనియన్ జిల్లా కార్య వర్గసభ్యులు సగినాల రవికు మార్, ఉపాధ్యాక్షులు శ్యామ్, ఎలా క్ట్రానిక్ మీడియా ఉపాధ్యా క్షులు దుద్యాల చంద్ర, ఆత్మకూరు డివిజన్ కమిటి అధ్యక్షులు కమతం వెంకటకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యాక్షులు సైబుద్దిన్‌తో పాటు కమిటి సభ్యులు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని దుశ్శా లవలతో, పూలమాలతో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ఓ ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేస్తానని ఎపియుడబ్ల్యుజే యూనియన్ నాయకులకు బుడ్డా రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలాక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బాలరాజు, మల్లయ్య, అక్షరం ఎడిటర్ శ్రీను, వహీద్, వెలుగోడు మండల రిపోర్టరులు చాంద్‌బాష, రఘురాముడు, కొత్తమండల రిపోర్టరులు బొల్లు ప్రసాద్, బాస్కరగౌడ్, ప్రజాశక్తి స్వాములు, ధిశబ్యూరో ఇంచార్జ్ నాగేశ్వరరావు, టివి9 శివగౌడ్, ఆంధ్రజ్యోతి రూరల్ సురేష్, ఖాదర్‌బాష, నరేష్‌రెడ్డి, ప్రింటి, ఎలాక్ట్రానిక్ మీడియా మిత్రులు, పాల్గొన్నారు.

## సత్వర కేసుల పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయం

:- జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి



**పత్తికొండ,జూన్ 29,ప్రభాతవార్త :** సత్వర కేసుల పరిష్కారమే లోక్ అదాలత్ ధ్యేయమని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్బంగా జడ్జి ఎంఎస్ భారతి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో ఇరువర్గాల కక్షిదారులను విచారించి 81కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో 42ఐపిసి క్రిమినల్ కేసులు,17సివిల్ కేసులు,3 భరణం కేసులు,9 చెక్ బౌన్స్ కేసులు,10 ఈపి కేసులు ఉన్నాయని తెలిపారు. క్లర్క్ రమణమ్మ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి,ప్రధాన కార్యదర్శి మహేష్,న్యాయవాదులు ఎల్లారెడ్డి,మై రాముడు,సురేష్‌కుమార్,సత్యనారాయణ, ఈరన్న,మల్లి కార్జున,రమేష్ బాబు,నరసింహయ్య, సురేంద్ర,కృష్ణయ్య,బాలభాష,దామోదర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక జడ్జి



**మంత్రాలయం,జూన్ 29,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్రం,కలబురిగి జడ్జి అశోక్ శనివారం మంత్రాలయం విచ్చే శారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట ఎస్ఐ గోపినాథ్ తదితరులు ఉన్నారు.

## మండలంలో మట్టి నమూనా సేకరణ



**గడివేముల, జూన్29, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో మట్టి నమూనా ను ఏవిధంగా రైతు పొలంలో సేకరించాలో మండల వ్యవసాయాధికారి(ఏఓ) హేమసుందర్‌రెడ్డి శనివారం రైతులకు సూచించారు. ఐదు ఎకరాలను ఒక యూనిట్‌గా గట్ల దగ్గర గానీ, ఎత్తు మరియు గుంత పొలాల్లో కాకుండా చదునుగా ఉన్న పొలాల్లో ఒక నమూనాకి 15 చోట్ల మట్టి సేకరించాలన్నారు.

**- మట్టి తీసే విధానం :** పికాచితో ఒక అర్ధ అడుగు గుంత తీసి అందులోని పొరలను రాల్చుకొని ఒక్కొక్కచోట అర కేజీ మన్ను తీసుకుని ఆవిధంగా 15 చోట్ల వచ్చిన మట్టిని అంతా ఒక పట్టమీద వేసి బాగా కలిపి, క్వాడ్రపుల్ పద్ధతిలో అర కేజీ మన్ను వచ్చేంతవరకు చేసి మట్టిని కవర్‌లో వేసి అందులో ఒక చీటీపైన రైతు పేరు, తండ్రి పేరు, ఫోన్ నంబర్, గ్రామం, మండలం రాసి సంబంధిత ఆర్‌బీకే సిబ్బందికి అందజేయాలన్నారు. వాటిని ప్రయోగశలలకు పంపి పరీక్ష చేస్తారని, ఆ తర్వాత రైతు యొక్క ఫోన్ నంబర్‌కి రిపోర్టు మెసేజ్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు.

**- ఉపయోగాలు :** మట్టి నమూనా చేయించుకుంటే నేల యొక్క సారవంతాన్ని తెలుసుకోవచ్చని ఏఓ చెప్పారు. పోషకాల ఆవశ్యకత కోసం, సమస్యాత్మక నేలలు బాగు చేయడం కోసం, సమగ్ర సమతుల ఎరువుల యాజమాన్యాన్ని పాటించడం కోసం, చివరగా మొక్క నిలబడడానికి, నీరు పోషకాలు అందించేందుకు, సేంద్రియ కర్బనము, ముఖ్య పోషకాలు నత్రజని, భాస్వరం, పొటాష్, ఉప పోషకాలు క్యాల్షియం, సల్ఫర్, మెగ్నీషియం సూక్ష్మ పోషకాలైన జింకు, కాపర్, ఐరన్, మ్యాంగనీస్, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్, సోడియం, కోబాల్ట్ లభిస్తాయన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

- జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం
- 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి



**ఆదోనిలీగల్, జూన్29, ప్రభాతవార్త;** రాజీ మార్గమే రాజమార్గమని, జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారమవుతాయని 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ఆదోని జిల్లా కోర్టు ప్రాంగణంలో వివిధ రకాలైన కేసులను వారు పరిష్కరించారు. ఏళ్ల తరబడి వివిధ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతూ విసుగుచెందిన బాధితులు జాతీయ లోక్‌అదాలత్ అనే కార్యక్రమం ద్వారా తమ కేసులను సత్వర పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాధితులకు సూచించారు. వివిధ రకాలైన కేసులకు సంబంధించి దాదపాఉ 78 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. అనవసరంగా కాలాన్ని వృథా చేసుకోకుండా, కోర్టుల చుట్టూ తిరగకుండా వివిధ కేసులకు సంబంధించిన వారు జాతీయ లోక్ అదాలత్ ద్వారానే తక్షణ పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చనతో పాటు జాతీయ లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవాదులు సి.ఆనంద్, బి.రామంజి, మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# నగర పంచాయితీ కార్యాలయం వద్ద మొహరించిన పోలీసులు బలగాలు

- ఊపందుకున్న పలు రకాల చర్చలు
- కౌన్సిల్ సమావేశంలో అధికారుల పై చైర్మన్ అసహనం



**బేతంచెర్ల, జూన్ 29, ప్రభాతవార్త:** నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం ఉండడంతో పోలీసులు ఎన్నడులేని విధంగా నగర పంచాయితీ కార్యాలయం వద్ద మొహరించడంతో పలు రకాల చర్చలు పట్టణంలో ఊపందుకున్నాయి. నగర పంచాయితీ చైర్మన్ శేషాచలంరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారుల సమాధానాల పై అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మారడంతో అధికార పార్టీ వర్గాలు చైర్మన్ స్థానాన్ని దక్కించుకునేందుకు యత్నాలు ప్రారంభించినట్లు చర్చలు జరిగాయి. దీంతో కౌన్సిల్ సమావేశాలు జరుగుతుండడంతో పోలీసులు అధిక సంఖ్యలో నగర పంచాయితీ కార్యాలయం వద్ద మొహరించారు. ఏకంగా ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలతోపాటు ఇతర పోలీస్ సిబ్బంది మొహరించడంతో పట్టణ వాసులు పలు రకాల చర్చల్లోకి వెళ్లిపోయారు. అయితే ఎట్టకేలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభమవ్వగానే సమావేశంలో కౌన్సిలర్లు తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే వీధి దీపాలు, ఇతర సమస్యలను తీసుకునిరావడం జరిగింది. ప్రస్తుతం మెప్మా అకౌంటెంట్‌గా పనిచేస్తున్న పొరుగుసేవల ఉదో్యగిని రెగ్యులర్ చేయాలన్న విషయాన్ని అజెండాలో ఆమోదించాలని పెట్టడం పై పి.రామాంజనేయులు అనే కౌన్సిలర్ అభ్యంతరం తెలిపారు. మెప్మా నియమించిన ఉద్యోగిని తీసుకోకుండా పొరుగు సేవల్లో ఉన్న ఉద్యోగిని రెగ్యులర్ చేయడం ఏమిటని అడిగారు. మెప్మా వేతనం చెల్లించి నియమించిన ఉద్యోగిని తీసుకుని పొరుగుసేవల ఉద్యోగిని దేనికైనా నియమించుకోండని కోరారు. అలాగే 2020 నుండి 2024,2025 వరకు ఉద్యోగుల జీపీఎఫ్ గ్రాంటును గురించి చర్చించారు. కారు బాడుగుకు తీసుకున్నామని సంబంధిత బిల్లులు చెల్లింపుకు ఆమోదం తెలపాలని అజెండాలో సూచించగా ఇబ్రహీం అనే కౌన్సిలర్ సంబంధిత కారు వివరాలు తెలియపరచాలని డిమాండ్ చేశారు. అలాగే కందకం నిర్మాణం కోసం బుగ్గన శంకరమ్మ అనే మహిళా రైతు వ్యవసాయ పొలం 19సెంట్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందని దీనికిగాను భవిష్యత్తులో సంబంధిత పొలం కమర్షియల్‌గా మార్చి ప్లాట్లు వేస్తే పంచాయితీకి వచ్చే ఓపెన్ సైట్ మినహాయించాలని అజెండాలో ఉంచగా ఉచితం కాదు బదులుగా అని రాయండని డిమాండ్ చేశారు. అలాగే పది ఎకరాల్లో లేఔట్ చేసిన దాని పై ఓపెన్ సైట్ తీసుకోకపోవడం ఏమిటని ఇబ్రహీం అధికారులను ప్రశ్నించారు. దీని పై ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని కమిషనర్ రమేష్ బాబు సమాధానం ఇచ్చారు. దుర్గాపేటలో నీటి సరఫరాలేదని నంద్యాల కుమారి అనే కౌన్సిలర్ సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. రామగోపాల్ అనే కౌన్సిలర్ చాలా కాలంగా తమ ప్రాంతంలో రోడ్డు వేస్తామని ఇప్పటి వరకు వేయడంలేదని అలాగే నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సరఫరా చేయడంలో ఎన్నిమార్లు విన్నవించినా నిర్లక్ష్యం చేస్తున్నరన్నారు. వీటి పై చైర్మన్ అధికారులతో మాట్లాడుతూ వారి పని తీరు పై అసహనం వ్యక్తం చేశారు. సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎమ్మెల్యేను నియమించినప్పుడు మాత్రమే సమావేశానికి ఎమ్మెల్యే హాజరవుతారని లేనియెడల సాధారణ సభ్యుల స్థానంలోనే కూర్చోవలసి ఉంటుందని కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. ఎట్టకేలకు సమావేశం ప్రశాంతంగా ముగిసింది. అయితే ఎమ్మెల్యేగాని, మంత్రిగాని ఎవరు సమావేశానికి హాజరుకారని తెలిసినప్పటికి పోలీసులు భారీ ఎత్తున నగర పంచాయితీ కార్యాలయం వద్ద మొహరించడం గమనార్హం.

## ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా ఎదగాలి

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- తేదేపా హయాంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తోడ్పాటు
- టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఘనంగా సన్మానం



**బనగానపల్లెరూరల్, జూన్ 29, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయపరంగా కూడా అభివృద్ధి చెందాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు ఆర్యవైశ్య సంఘం నాయకులతోపాటు పలువురు వ్యాపారులతో కలిసి టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో ఉన్న అనేక వ్యాపారాల అభివృద్ధితోపాటు అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా తేదేపా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులను ఆర్థికంగా మరియు రాజకీయంగా అభివృద్ధి పరచడంలో పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కాసుల జంగంశెట్టి, భరతుడు, బచ్చు భాస్కర్, వంకదార ప్రసాద్, పీఎస్ నారాయణ, శివచంద్రయ్య, శివరాజు, భవనం శ్రీనివాసులు, మధుసూదన్, బండారు ప్రకాష్ తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో నోరువిప్పని కౌన్సిలర్లు.. అధికారులపై చిందులు వేశారు..!

:- కొత్త శాసనసభ్యులు మెప్పు కోసం సమస్యలపై గళం విప్పారు

:- గౌరవ సభ్యుడుగా కౌన్సిల్‌గా హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూన్ 29,ప్రభాతవార్త :**

గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వంలో పట్టణ సమస్యలపై గళం విప్పని వైసిపి కౌన్సిలర్లు శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నోరు విప్పి కొత్త ఎమ్మెల్యే ముందు మెప్పు కోసం నానా హంగామా చేశారా..లేక నిజంగా సమస్యల కోసమే నోరు విప్పారా..అన్న విషయం ప్రశ్నగా మిగిలింది. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్ పర్సన్ శాంత అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి గౌరవ సభ్యుడిగా ఎమ్మెల్యే పార్థసారథి హాజరయ్యారు. అంతకుముందు ఎమ్మెల్యే పార్థసారథికి కమీషనర్ రామచంద్రరెడ్డి,ఎంఈ వెంకట చలపతి రెడ్డిలు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. సభ ప్రారంభం కాగానే ముందుగా 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి గత ప్రభుత్వ హయాంలో వార్డు సమస్యలపై ఇచ్చిన వినతులు ఇంతవరకు ఆ సమస్యలను పరిష్కరించలేదని ప్రతి కౌన్సిలింగ్ మీటింగ్‌లో ఇచ్చిన వినతులు ఇంతకు ఉన్నాయా లేక మాలన పడేశారా లేక చెత్త బుట్టల పాలు చేశారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కౌన్సిలర్లు సమస్యలపై అధికారులను నిలదీశారు. సమావేశంలో లేవనెత్తిన సమస్యలను రికార్డు చేయాలని కౌన్సిలర్ బాలాజీ విజ్ఞప్తి చేశారు. ప్రతి అంశాన్ని మినిట్స్‌లో పొందుపరుస్తున్నామని కమీషనర్ రామచంద్రరెడ్డి వివరణ ఇచ్చారు. వాకిటాకులు కొనుగోలు చేశారు తప్ప ఎవరితో ఉన్నాయో చెప్పాలని ఆ విషయాన్ని పలు దఫాలుగా దృష్టికి తెచ్చిన స్పందన లేదని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసం అంటూ అసహనం వ్యక్తం చేశారు. అమృత స్కీం కింద విడుదలైన నిధులకు టాక్స్ మున్సిపల్ జనరల్ ఫండ్స్ చెల్లించడం ఏమిటని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి ప్రశ్నించారు. బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో మొసలిని పట్టినందుకు రూ.2లక్షలు ఖర్చు అని చెప్పడం అభ్యంతకరమని నిలదీశారు. మున్సిపాలిటీలో ఎంత మేర నిధులు ఉన్నాయో తెలపాలని కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి ప్రశ్నించారు. నిధులు రూ.2కోట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలర్ బాను తాగునీటి ఎద్దడి ఉందని తమ కాలనీవైపు చూడాలని ఆమె అధికారులను కోరారు. అల్ఫా స్కూల్ వద్ద కల్వర్టు,డ్రైనేజీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కౌన్సిలర్ ఉస్మాన్ కోరారు. అజెండా తయారు చేసే ముందు సభ్యులతో సంప్రదించకుండ ఏకపక్షంగా ఎలా తయారు చేస్తారని వైస్ చైర్మన్ నరసింహులు వాపోయారు .చైర్‌పర్సన్ అనుమతి లేకుండానే అజెండాలో ఎన్నో అంశాలు పొందుపరిచారని వాటిని మేము ఆమోదించమని అభ్యంతరం తెలిపారు. మెయింటెనెన్స్ కింద ఏకపక్షంగా నిధులు దుర్వినియోగం చేసే దిశగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని నరసింహులు తెలిపారు.

**ఆదోని అభివృద్ధికి పాటుపడదాం :-** వెనుకబడ్డ ఆదోనిని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే దిశగా సమిష్టిగా పాటు పడదామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేశారు. అజెండా తయారు సమయంలో కూడా కులంకుశంగా చర్చ చేసి రూపొందిస్తే సమస్యలు రావని పొరపాటు జరగకుండ చూసుకోవాలని చైర్‌పర్సన్ శాంతకు ఎమ్మెల్యే సూచించారు. అధికారులను భాద్యులు చేసే దిశగా కౌన్సిలర్లు మాట్లాడుతున్నారని తప్పు ఎక్కడ జరిగిందో చర్చించుకున్నప్పుడే తెలుస్తోందని సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. అన్ని వార్డుల్లో పర్యటిస్తామని నెలకొన్న సమస్యలను కచ్చితంగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. రాజకీయాలు అన్నది ఎన్నికల వరకేనని అభివృద్ధి వైపు అందరు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మహమ్మద్ గౌస్,డిఈలు నాయక్,ఏఈలు రాజశేఖర్‌రెడ్డి,కృపాకర్,కౌన్సిలర్లు చిన్న నాగరత్నమ్మ,హిందూ, లోకేశ్వరి ,రాజేశ్వర్‌రెడ్డి,వసీం,అశోక్,రాజేశ్వరి,భారతి,మీనుగ లక్ష్మి,ఫయాజ్,కోఆప్షన్ మెంబర్ తిమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మేల్యేను అవమానించడం మంచిది కాదు -ఎమ్మేల్యే



**నందికొట్కూరు,జూన్ 29,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై చర్చించే మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నుంచి వైకాపా చెందిన చైర్మన్ మరియు కౌన్సిలర్లు బయటికి వెళ్ళిపోవడంపై శాసనసభ్యులు గిత్తా జయసూర్య తీవ్రస్థాయిలో స్పంధిస్తూ దళిత ఎమ్మేల్యేను అవమానించడం మంచిది కాదని ఆయన అన్నారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మేల్యే హాజరై ముందుగా డా.బి.ఆర్.అంబేదద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. అధికారులు బిల్లుల అమోదం కోసం అజెండాలలోని పలు అంశాలు చదివి వినిపించారు. అందులో కొన్ని పనులకు అధికారులు తీర్మానానికి పెట్టడంపై చైర్మన్, కొంత మంది కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మేల్యే పనులు చేసి ఉంటే బిల్లులు ఆమోదించాలన్నారు. సమావేశం జరుగుతుంగానే చైర్మన్, కౌన్సిలర్లు బయటికి వెళ్ళిపోయారు. దీనిపై ఎమ్మేల్యే అసంతృప్తిని వ్యక్తం చేస్తు ప్రజా సమస్యలపై హుందాతనంగా చర్చించాలి అంతే కాని బయటికి పోవడం వలన సమావేశాన్ని అవమానించడమేనన్నారు. కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, జాకీర్ హుశ్శేన్ పలు సమస్యలపై అధికారులను నిదీశారు. ఎమ్మేల్యే మాట్లాడుతు మున్సిపాల్టిలో వివిధ విభాగాలలో రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, దినసరి కూలీలు ఎంత మంది పనిచేస్తున్నారో వివరాలు ఇవ్వాలని అలాగై పన్నులు, దుకాణాల అద్దెలు, మార్కెటింగ్ వేలాల నుండి ఎంత వస్తున్నది వివరాలు ఇవ్వాలని, దుకాణాలు వేలం పొందిన వారు మాత్రమే యజమానులుగా ఉండాలని అలా లేనిపక్షంలో తగు చర్యలు తీసుకొంటామన్నారు. త్వరలోనే మున్సిపాల్టి అధికారులతో రివ్యూ మీటింగ్ పెడతానని పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన తెలిపారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పట్టణానికి మంచినీరు అంధించేందుకు రూ.109 కోట్లు టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి మంజూరు చేయించారని పనులు ఎందుకు ఆగిపోయాయని వాటి వివరాలు ఇవ్వాలని తెలిపారు. కౌన్సిల్ సమావేశానికి దుమ్మా కొట్టిన వివిధ శాఖల అధికారుకు మెమోలు ఇవ్వాలని ఎమ్మేల్యే తెలిపారు. అలాగే గతంలో కర్నూలు రోడ్డులో అప్పటి ఉపముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి ఇతర మంత్రులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫకాలు లేవని వాటిని ఎవరు తొలగించారో అవి ఏమైనాయి పోలీసులు ఆరా తీయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్.చైర్మన్లు మొల్ల రబ్బానీ, ప్రశాంతి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సి.ఐ.లు జి.ప్రకాష్‌కుమార్, విజయబాస్కర్, ఎస్సైల ఆధ్వర్యంలో భారీ భంధోబస్తు ఏర్పాటు చేశారు.

## బంగారు హారం విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్29,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రకు శనివారంనాడు తెలంగానా రాష్ట్రం హైదరబాద్ వాస్తవ్యులు నూకల నటరాజ్ దంపతులు 375 గ్రాముల 400 మిల్లిగ్రాముల బరువుగల లక్ష్మీకాసుల బంగారు హారాన్ని అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ బంగారు అభరణాన్ని ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు,ఆలయ ప్రధానార్చకులు మార్కెండేయస్వామి,అమ్మవారి ఆలయం ఎన్స్‌పేక్టర్ రామనాయుడులకు అందజేయడం జరిగింది.ఈ హారం విలువ సుమారు రూ.24,41,433/-లని దాతలు తెలిపారు.ఈ సమర్పణ అనంతరం దాతలకు వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## జూలై I నుంచి త్రిబుల్ ఐఐఐటి ధరఖాస్తుల పరిశీలన

–జూలై 11న మొదటి విడత ఎంపికైన విద్యార్థుల తొలి జాబితా




**నంద్యాల విద్య, జూన్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్రిబుల్ ఐఐఐటి కళాశాలల ప్రవేశాలకు వచ్చిన ధరఖాస్తులను జూలై 1 నుంచి పరిశీలించేందుకు అడ్మిషన్స్ కన్వీనర్ అమరేంద్రకుమార్ తెలిపారు. రాష్ట్రంలో 4300 త్రిబుల్ ఐఐఐటి సీట్ల ఎంపిక కోసం విద్యార్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఈనెల 25తో ధరఖాస్తుల గడువు ముగిసింది. మొత్తం 4,300 సీట్లకు 53,563 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 34,154 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల ఉంచి 19,671 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడ సుమారు 48 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడం విశేషం. జూలై 11న క్యాంపస్‌ల వారిగా ఎంపికైన వారి విద్యార్థుల తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. భారత్ స్కౌట్స్ గైడ్స్, దివ్యాంగులు, స్పోర్ట్స్ కోటాలో, ఎన్‌సిసి, సైన్యంలో పనిచేసి పదవీవిరమణ పొందిన వారి పిల్లల ధరకాస్తులను జూలై 1 నుంచి 5 వరకు పరిశీలిస్తామన్నారు. దశలవారిగా ఖాళీలన్నింటిని పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్దం చేశామన్నారు.